# ఎన్నికల బరిలో 30మంది

- సంగారెడ్డిలో నామినేషన్ పత్రాల పరిశీలన..
- ఒకరి నామినేషన్ తిరస్కరించిన అధికారులు
- అత్యధికంగా బరిలో నిలిచిన స్వతంత్రులు
- ఎన్నికల పరిశీలకుడిగా పవన్‌కుమార్

సంగారెడ్డి, నవంబర్ 13 : తెలంగాణ శాసనసభ సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగడంతో ఈ నెల 3 నుంచి 10 వరకు ఎన్నికల సంఘం నియమ, నిబంధనలతో అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. సోమవారం నామినేషన్ల పరిశీలన కొనసాగింది. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల పరిశీలకుడు పవన్‌కుమార్ పరిశీలిస్తున్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను ఎన్నికల పరిశీలకుడు పవన్‌కుమార్, నియోజకవర్గ ఎన్నికల అధికారి రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. 31 మంది అభ్యర్థులు 51సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ తరపున నామినేషన్ వేసిన రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే ఫారం-ఏ, బీ సమర్పించకపోవడంతో తిరస్కరణకు గురైందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. మిగతా అభ్యర్థులను నామినేషన్లను పరిశీలించి, ఆమోదించారు. మొత్తంగా 30 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈసారి ఎన్నికల్లో అత్యధికంగా స్వతంత్ర అభ్యర్థులు 16 మంది పోటీలో ఉండడం విశేషం. వివిధ రాజకీయ పార్టీల తరపున 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అధికారులు వెల్లడించారు. బహుజన సమాజ్ పార్టీ నుంచి క్యాసారం ప్రవీణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నుంచి చింతా ప్రభాకర్, కాంగ్రెస్ నుంచి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ నుంచి పులిమామిడి రాజు, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా నుంచి చంద్రమోహన్, తెలంగాణ ప్రజాశక్తి పార్టీ నుంచి దొడ్ల వెంకటేశం, ఇండియా ప్రజాబంధు పార్టీ నుంచి తోట నర్సింహులు, ఆలిండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ నుంచి పోలీసు రాంచంద్రయ్య, బహుజన రిపబ్లికన్ సోషలిస్ట్ పార్టీ నుంచి మైత్రి మనోహర్, దేశ్ జనతా పార్టీ నుంచి మహమ్మద్ జావిద్, విద్యార్థుల రాజకీయ పార్టీ నుంచి రేగోటీ శరత్‌కుమార్, బహుజన ముక్తి పార్టీ నుంచి పల్వనూర్ శేఖర్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి డి.శ్రీనివాస్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి సత్యనారాయణగౌడ్‌తోపాటు మరో 16 మంది స్వాతంత్ర అభ్యర్థులుగా సంగారెడ్డి నియోజకవర్గంలో పోటీలో ఉండనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ మైదానంలో ప్రత్యేక గదుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని స్థానిక అధికారులతో కలిసి ఎన్నికల పరిశీలకుడు పవన్‌కుమార్ సందర్శించారు.

# విద్యతోనే నవ సమాజ నిర్మాణం

- తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 13 : విద్య ద్వారానే నవ సమాజ నిర్మాణం జరుగుతుందని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం తారా ప్రభుత్వ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధిలో విద్యదే ప్రధాన పాత్ర అన్నారు. భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలామ్ విద్యావ్యవస్థకు పటిష్టమైన పునాది వేసి, దేశంలో అనేక సాంకేతిక విద్యా సంస్థలను ఏర్పాటు చేయడంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. అబుల్ కలామ్ అజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవం, రాష్ట్రీయ శిక్షా దివస్‌గా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజల్లో విద్య ఆవశ్యకత దేశాభివృద్ధిలో ఏవిధంగా ఉంటుందో అవగాహన కల్పించడానికి, విద్య ప్రాముఖ్యతను తెలియజేడానికి ప్రతి ఏడాది నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్ధులు, అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ రవికుమార్, రాజశేఖర్, రాజేశ్, శాంతికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



కంది : చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



కొండాపూర్ : చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# ఇంటింటికీ బీఆర్‌ఎస్

- ప్రభాకరన్న.. మేము సైతం మీ వెంటే
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న జనం
- గెలిపించండి.. అందుబాటులో ఉంటా
- ఎన్నికలప్పుడు వచ్చేవారికి గుణపాఠం చెప్పాలి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

కొండాపూర్/ కంది, నవంబర్ 13 : ప్రభాకర్ అన్న.. మేము సైతం మీ వెంటే ఉంటాం అంటూ కొండాపూర్ మండల ప్రజలు బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి, మునిదేవునిపల్లి, గడిమల్కాపూర్, మన్‌సాన్‌పల్లి, సీహెచ్ కోనాపూర్, మాందాపూర్, శివన్నగూడెం గ్రామల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తాను ఓటమి చెందినా.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రూ. 400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతులకు రైతుబంధు ఆర్థికసాయాన్ని పెంచుతామని, ఆసరా పింఛన్లకు ఇస్తున్న ఆర్థికసాయాన్ని పెంచుతామని వివరించారు. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటేయాలని, గెలిచాక ప్రజలను పట్టించుకోని నాయకుడికి బుద్ధి చెప్పాలని ఓటర్లకు చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు.

**జగ్గారెడ్డి గెలిచినా.. లాభం లేదు**

**★ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం**

సంగారెడ్డి ఎమ్మెల్యేగా జగ్గారెడ్డి గెలిచిన ఏమీ లాభం లేదని, ఇప్పుడు కూడా ఆయనకు ఓటేసినా ప్రయోజనం లేదని, ప్రజలను పట్టించుకోని నాయకులకు ఓటర్లు తమ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తికి ఎందుకు ఓటేయ్యాలని ప్రశ్నించారు. సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ విజయం ఖాయమన్నారు. చింతా ప్రభాకర్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అని కొనియాడారు. ఆయన గత ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా ఇప్పటి వరకు ప్రజలకు అందబాటులో ఉంటున్నారన్నారు. ఇలాంటి వ్యక్తిని గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు తిరుపతిరెడ్డి, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ పద్మావతీ పాండురంగం, వైస్‌ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మొద్దీన్, రైతుబంధు మండలాధ్యక్షుడు మల్లేశం, సర్పంచ్‌లు అనితానర్సింహులు, మాణయ్య, బీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, రాం దాస్, సొసైటీ చైర్మన్లు పవన్‌కుమార్, రాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, నేతలు జగదీశ్వర్, నగేశ్, శ్రీధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యానందం, మల్లాగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, రామాగౌడ్, ఇంద్రారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, జలీల్, గురుకిరణ్, ప్రభుదాస్, నాగయ్య, ప్రభుస్వామి, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో చేరికలు**

కొండాపూర్ మండలంలోని గంగారం, కొండాపూర్, మల్లేపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు వనపర్తి భాస్కర్, మహబూబ్ అలీతోపాటు మరో 100 మందికి పైగా చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, వార్డు సభ్యులు పాండు, భాస్కర్, నర్సింహారెడ్డి, రాజు, రమణారెడ్డి, నసీరుద్దీన్, శేఖర్‌స్వామి, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు**

కంది మండలం చేర్యాల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చేర్యాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గ్రామాల్లో మరింత అభివృద్ధి, సంక్షేమం కావాలంటే బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాల్సిందేనని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని కోరారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో రామంతాపురం కేతన్, కుమ్మరి ప్రవీణ్, చిమలదరి ప్రణయ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఉన్నారు.



చింతా ప్రభాకర్‌కు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



కొండాపూర్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్



ఎన్నికల ప్రచారంలో ఆదివాసీల నృత్య ప్రదర్శన



ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు

# పోలింగ్ తేదీ స్టిక్కర్ విడుదల

- ఆవిష్కరించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్



పోలింగ్ తేదీ స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 13 : ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ తేదీ 30.11.2023ను గుర్తు పెట్టుకొని, ఖచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ తేదీకి సంబంధించిన స్టిక్కర్‌ను సోమవారం తన చాంబర్‌లో అదనపు కలెక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. ప్రజలు ఓటుహక్కు వినియోగించుకునేలా పోలింగ్ తేదీ స్టిక్కర్‌ను ఇంటింటికీ అతికించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి అఖిలేశ్‌రెడ్డి, డీఆర్వో నగేశ్, అధికారులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




**WANTED**

★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
**NT-314452**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.